## క్లుప్తంగా

### ధరలను నియంత్రించాలి

**అశ్వారావుపేటరూరల్:** దసరా పండుగ సమయంలో పెరిగిన నిత్యావసరాల ధరలను తక్షణమే నియంత్రించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామంలో రాజులు అధ్యక్షతన గ్రామశాఖ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యతరగతి కుటుంబాలకు పెరిగిన ధరలు భారంగా మారుతున్నాయని అన్నారు. అనంతరం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా కుంజా మురళిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ నాయకులు గంగరాజు, లక్ష్మణరావు, ముత్యాలరావు, జోగయ్య, దుర్గారావు పాల్గొన్నారు.

### మంత్రి వ్యాఖ్యలు గర్హనీయం

**కరకగూడెం:** సినీనటులు నాగ చైతన్య, సమంత దంపతులు విడిపోవడానికి, ఎన్ కన్వెన్షన్ విషయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కారణమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం సరికావని బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కాసు లావణ్య బుధవారం ఓ ప్రకటనలో మండిపడ్డారు. వెంటనే మంత్రి బేషరతుగా క్షమాపణలు చెప్పి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### జీపీ కార్యదర్శికి సన్మానం

**గుండాల:** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గుండాల గ్రామపంచాయతీ ఏకో బ్రిక్స్ వినియోగంతో పాటు సత్యనారాయణ పుష్పాలతో పడవ తయారు చేసి చెరువుల వదలడంపై గుండాల గ్రామ పంచాయతీకి ఉత్తమ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిని బుధవారం స్థానికులు సన్మానించారు.

### కలెక్టర్‌కు వినతి

**అశ్వాపురం:** మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని, శ్మశానవాటికకు రహదారి నిర్మించాలని అశ్వాపురంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. ఆధార్ సెంటర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని ఆధార్ సెంటర్ నిర్వాహకుడు వెలమ రాజేందర్ వినతిపత్రం అందజేశారు.

### స్వచ్ఛతా హీ సేవా..

**అశ్వారావుపేటరూరల్:** మండలంలోని ఆసుపాక, గుమ్మడవల్లి, నారాయణపురం, వినాయకపురం, పేరాయిగూడెం, అశ్వారావుపేటతోపాటు పలు పంచాయతీల్లో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ ఆఫీసుల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శ్రమదానం చేశారు. అలాగే పరిసరాలను శుభ్రం చేసి, అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నియంత్రణ చర్యలు

**భద్రాచలంఅర్బన్:** భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద ఆటోలు నిలిపి ఉంచడంతో నిత్యం ఆ ప్రాంతం అంతా రద్దీగా ఉంటూ ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. దీనిని అధిగమించేందుకు గాను ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ రోడ్డుపై బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఇదే విధంగా పట్టణంలోని ఇతర సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు.

### శీతలపేటికకు మరమ్మతులు

**అశ్వాపురం:** మొండికుంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రజల అవసరాల నిమిత్తం శీతలశవపేటికను అందజేశారు. సర్పంచ్‌ల పదవీకాలం అయిపోయాక శీతల పేటిక పాడై నిరుపయోగంగా మారింది. ఎవరూ పట్టించుకోకపోవడంతో మల్లారెడ్డి సొంత నిధులతో మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకొచ్చారు.

### స్వచ్ఛ భారత్..



చర్ల వీధుల్లో శుభ్రం చేస్తున్న సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ అధికారులు

**చర్ల:** మండల కేంద్రమైన చర్లలో బుధవారం సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా సీఆర్‌పీఎఫ్ అధికారులు, జవాన్లు చర్లలోని పలు ప్రధాన వీధులను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. కార్యాక్రమంలో చర్లలోని సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ క్యాంపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పూజకు వేళాయె చందమామ..

తెలంగాణ సంస్కృతికి, యువతుల కేరింతలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొమ్మిదిరోజులు కొనసాగే ఈ కార్యక్రమం మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సాహంగా సాగింది. మహిళలు యువతులు తంగేడు, గుమ్మడి, గునుగు, టేకు, గులాభి తదితర తీరొక్క పూలతో పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చి అందంగా అలంకరించారు. గ్రామాల్లో గద్దెల వద్ద బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం ఐదు గంటల నుంచే ఆట పాటలతో సందడి చేశారు. భక్తి శ్రద్ధలతో గౌరమ్మకు పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



గుండాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



భద్రాచలంటౌన్: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావ్



దుమ్ముగూడెం: కే లక్ష్మీపురం గ్రామంలో బతుకమ్మ సంబరాల్లో మహిళలు..



కరకగూడెం: గౌరమ్మ ప్రతిమతో..



బతుకమ్మతో తల్లీకూతుళ్లు..



గుండాల: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు..



కరకగూడెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు



మణుగూరురూరల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

# ఉపాధిహామీ ప్రణాళికపై గ్రామసభలు

**దమ్మపేట:** ప్రజల భాగస్వామ్యంతో 2025–26 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం పరిధిలోని పనులకు ప్రణాళిక తయారు చేయడానికి మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీల్లో గ్రామసభలను బుధవారం నిర్వహించారు. జమేదార్ బంజర గ్రామంలో జరిగిన సభకు జిల్లా అడిషనల్ డీఆర్డీఓ రవి హాజరై మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన 26 పనుల్లో మన జిల్లా కలెక్టర్ 39 పనులను ముఖ్యమైనవిగా గుర్తించి, తద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరినట్టుగా తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ పీఓ వేముల సుధాకర్, జేఈ స్వామి కార్యదర్శి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**చంద్రుగొండ:** ఉపాధి హామీ పథకం పనులను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీఓ బయ్యారపు అశోక్ సూచించారు. చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎంపీడీఓ మాట్లాడుతూ.. 3.33 లక్షల పనిదినాలకు కావాల్సిన పనులను పంచాయితీల వారిగా గుర్తిచాలని సూచించారు. ఉపాధి పథకంలో మొత్తం 266 పనులకు గాను 39 పనులకు కలెక్టర్ ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సభలో పంచాయతీ కార్యదర్శి



దమ్మపేట: గ్రామసభలో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీఓ రవి

రాజేందర్, ఈసీ నవీన్, మాజీ జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**కరకగూడెం:** ప్రణాళికతో గ్రామాల అభివృద్ధే తమ ముందున్న లక్ష్యమని కరకగూడెం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కుమార్ పేర్కొన్నారు. బుధవారం 2025–26 సంవత్సరానికి ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టే పనులకు మండలంలోని 16 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించి అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. ఈ మేరకు కరకగూడెంలో నిర్వహించిన గ్రామ సభలో కుమార్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో ఇంకుడు గుంతలు, గేదెలు, కోళ్లు, మేకల పెంపకం కోసం షెడ్లు నిర్మించుకోవాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ఉపాధిహామీ జేఈ బక్కయ్య, కార్యదర్శి మారుతీ యాదవ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వే

**మణుగూరుటౌన్:** ప్రతి కుటుంబాన్ని గుర్తించేందుకు సర్వే చేసి యూనిక్ నంబర్ ఇచ్చేందుకు వీలుగా గురువారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాఘవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీ రవీంద్రనాథ్ పినపాక అసెంబ్లీ నోడల్ ఆఫీసర్‌గా ఉంటారని, ఈ సర్వే మున్సిపాలిటీలోని ఆరో వార్డులో మొత్తం నాలుగు గ్రూపులుగా సర్వే నిర్వహిస్తాయని తెలిపారు.

### ఐదు నెలలుగా వేతనాలు రావట్లేదు..

**ములకలపల్లి:** మండలపరిధిలోని మల్టీపర్పస్ వర్కర్లుకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడంలేదని జీపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గంటా శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని బుధవారం ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులకు సమస్యను విన్నవించినా, ఫలితంలేకుండా పోయిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో నేటి నుంచి విధులను బహిష్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు. సంఘ నాయకులు చిటికె రామకృష్ణ, గద్దల మహేశ్, గుగులోతు శంకర్‌రావు, బొబ్బిలి బాబూరావు, సున్నం ప్రసాద్, వాడే కేశవ్, బత్తుల సంజీవరావు, మేకల రమేశ్, వర్కా రుక్మాంగధరరావు, సాయి రత్న తదితరులు పాల్గొన్నారు.

### రేపటి నుంచి టోర్నమెంట్

**మణుగూరురూరల్:** దసరా పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని పాత మణుగూరు గ్రౌండ్‌లో సామాజిక సేవకుడు గంట్ల రమేష్‌బాబు తండ్రి గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థంగా రేపటి నుంచి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మ్యాగి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన వారు రూ.వెయ్యి ఎంట్రీ ఫీజుతో తమ జట్టు సభ్యుల వివరాలతో నేటి సాయంత్రంలోపు నమోదు చేయించుకోవాలని తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని మండలాల క్రీడాకారులు ఏ మండానికి చెందిన వారైతే ఆ మండలానికే ఆడాలని, టోర్నమెంట్‌ను టెన్నీస్ బాల్‌తోనే నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు వెంటనే పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9573541173, 70938023945 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**భద్రాచలంఅర్బన్:** భద్రాచలం పట్టణంలోని మారుతి ఫార్మసీ కళాశాలలో బుధవారం టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం టౌన్ సీఐ సంజీవరావు మాట్లాడుతూ.. బ్యాంక్ లింకేజ్ సెల్‌ఫోన్‌ల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలు, ర్యాగింగ్, మత్తు పదార్థాలు వంటి అంశాలపై యువత తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏటీఎం, పిన్ నంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైనప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా 100 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఎస్ఐలు పీవీఎన్ రావు, విజయలక్ష్మి, కళాశాల కరస్పాండెంట్ డా.కాంతారావు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**అప్రమత్తంగా ఉండాలి**

**ములకలపల్లి:** సైబర్ నేరాలపై పూర్తి అప్రమత్తంగా



భద్రాచలంఅర్బన్: విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న భద్రాచలం టౌన్ సీఐ సంజీవరావు

ఉండాలని ఎస్సై రాజశేఖర్ సూచించారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం ములకలపల్లిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్‌కాల్స్‌ను విశ్వసించవద్దన్నారు. బ్యాంక్ అకౌంట్ నంబర్లు, పిన్ నంబర్లు ఇతరులకు చెప్పవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడి విషయాల్లో జాగ్రత్త వహించాలని తెలిపారు.

### విద్యార్థినికి సన్మానం

**గుండాల:** మండలంలోని పాలగుడెం గ్రామానికి చెందిన వజ్జ వీర కుమారి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబీబీఎస్లో సీట్ సాధించడంతో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్స్ మండల అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థిని బుధవారం ఘనంగా సన్మానించారు. వాసవీ క్లబ్ సభ్యులు మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రణీత్, గౌరిశెట్టి సత్యనారాయణ, తవిడి శెట్టి నాగరాజు, తవిడి శెట్టి రాంబాబు, మానాల ఉపేందరు, తాటిపల్లి సత్యం, తాడికొండ వీరన్న, అయిత పూజిత్, గౌరిశెట్టి శరత్, పాలడుగు భరత్, విద్యార్థిని తండ్రి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాలు ముస్తాబు



ఉత్సవాలకు ముస్తాబైన లలితా పరమేశ్వరి ఆలయం

**భద్రాచలంటౌన్:** భద్రాచలం పట్టణంలో అమ్మవారి ఆలయాలతో పాటు పలు కాలనీలలో ఏర్పాటు చేసిన మండపాలను శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. నేటి నుంచి ఈనెల 13 వరకు నిర్వహించే ఉత్సవాలకు కమిటీలు సర్వం సిద్ధం చేశాయి. పట్టణంలోని శాంతినగర్, మెడికల్ కాలనీల్లోనిని అమ్మవారి ఆలయాలకు రంగులు వేసి ప్రాంగణం మొత్తం క్లాత్ డెకరేషన్‌తో పాటు విద్యుత్ దీపాలతో అలంకరించారు.

### రోడ్లకు మరమ్మతులు



కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

**అశ్వారావుపేటరూరల్:** ఈ ఏడాది జూలై 18న వచ్చిన పెదవాగు వరద, భారీ వర్షాలకు కోతకు గురైన రహదారుల మరమ్మతులకు ఎట్టకేలకు నిధులు మంజూరు కాగా.. ఆయా రోడ్ల మరమ్మతుల పనులను ప్రారంభించారు. కాగా, రహదారులు కోతకు గురై భారీగా గండ్లు పడి నెలలు గడుస్తున్న మరమ్మతులు చేయకపోవడంతో 'సాక్షి'దినపత్రికలో గత ఆగస్టు 25వ తేదీన 'మేల్కొనండి..', గత నెల 13వ తేదీన 'ఇలాగే వదిలేస్తారా.? అనే శీర్షికలతో వరుస కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. దీంతో ఎట్టకేలకు వరద ప్రభావిత రోడ్లకు ఎఫ్‌డీఆర్ రిపోర్టు ప్రకారం మరమ్మతులకు రూ.7లక్షల 97వేల రూపాయాలు నిధులు మంజూరు అయినట్లు స్థానిక రోడ్లు భవనాల శాఖ డీఈఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు అశ్వారావుపేట మండలంలోని అనంతారం గ్రామంలోని రైతువేదిక నుంచి ఊట్లపల్లి, నారాయణపురం రోడ్‌లో, అలాగే వినాయకపురం–కుక్కునూరు రోడ్డులోని నారాయణపురం వద్దగల శ్రీ కట్టమైసమ్మ ఆలయం–బచ్చువారిగూడెం వంతెన వరకు కోతకు, గండ్లు పడిన చోట మరమ్మతులు చేస్తున్నారు. రోడ్ల మరమ్మతులు చేపట్టుతుండటంతో అటువైపుగా రాకపోకలు సాగించే వాహనదారుల అవస్థలు తీరనున్నాయి.

### తీరు మార్చుకోరా?



లైఫ్ జాకెట్లు లేకుండానే బోటు షికారు చేస్తున్న పర్యాటకులు

**భద్రాచలంఅర్బన్:** గోదావరిలో పర్యాటకులు కోసం బోటు నిర్వహన టెండర్ దక్కించుకున్న గుత్తేదారు పర్యాటకుల కోసం లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేయడం లేదు. ఇదే విషయంపై జులై 11న సాక్షిలో 'ప్రమాద పుటంచున పర్యాటకులు' అనే కథనం ప్రచురితమైంది. ఆ సమయంలో గ్రామ పంచాయతీ ఈఓ శ్రీనివాస్ సదరు గుత్తేదారుడికి నోటీస్ ఇచ్చారు. అనంతరం భద్రాచలంలో వచ్చిన వరదల కారణంగా బోటు నడవలేదు. తిరిగి ప్రారంభం అయిన రోజు నుంచి సదరు బోటు నిర్వాహకులు పర్యాటకులకు లైఫ్ జాకెట్లను ఇవ్వకుండానే బోటు షికారును నిర్వహిస్తున్నాడు.

### జీవాల పెంపుతో ఆదాయం

**ములకలపల్లి:** నాటుకోళ్లు, తెల్ల, నల్లజాతి పశువులు, చేపల పెంపకాలతో అధిక ఆదాయం పొందవచ్చని ప్రభుత్వ పశువైద్యాధికారి రామకృష్ణ సూచించారు. మండలకేంద్రంలోని గుడ్‌షఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధశారం ఏర్పాటు చేసిన మహిళా రైతుల సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడారు. సంస్థ సిబ్బంది సాగర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### త్రీఫేజ్ కరెంట్ ఇవ్వాలి

**దుమ్ముగూడెం:** మండలంలోని పోడుభూములు కలిగిన రైతాంగానికి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో సీపీఎం లచ్చిగూడెం 18వ శాఖ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శీలం రమేష్, తెల్లం భద్రయ్య, బోర్రయ్య, రామారావు, అపక నాగేశ్వరరావు, కాక కృష్ణమూర్తి, సుజాత, నాగేశ్వరరావు, రామకృష్ణ, సోంది లోకేష్, చలపతి, వెంకట్ రారాజు, కమల, సమ్మక్క, నాగమణి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

### తొలగించడం అన్యాయం

**ములకలపల్లి:** గ్రామపంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్ పేరిట ఏర్పాటు చేసిన అదనపు సిబ్బందిని తొలగించడం అన్యాయమని ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్‌కె.జబ్బార్ అన్నారు. జగన్నాథపురంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. వెంటనే పనుల్లోకి తీసుకోకపోతే ఆందోళన చేపడతామన్నారు.

# మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

జాతిపిత, మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ.. దేశ స్వాతంత్య్రం కోసం మహాత్మాగాంధీ సత్యం, అహింసలను ఆయుధాలకు మలుచుకుని ఎన్నో ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఫలితంగానే మనం స్వేచ్ఛా వాయువులను అనుభవిస్తున్నామని వెల్లడించారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరుటౌన్: గాంధీ చిత్రపటం వద్ద ఎమ్మెల్యే పాయం, నాయకులు



అన్నపురెడ్డిపల్లి: మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు



మణుగూరురూరల్: పూలమాల వేస్తున్న కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు



భద్రాచలంఅర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది, వావ్ సంస్థ బాధ్యులు



ములకలపల్లి: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



దుమ్ముగూడెం: పోలీస్ స్టేషన్‌లో గాంధీ జయంతి వేడుకలు..



భద్రాచలంటౌన్: వాణి పెట్రోల్ బంక్ వద్ద అన్నదానం..



చర్ల: గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చంద్రుగొండ: గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యసంఘం నాయకులు



బూర్గంపాడు: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి..



దమ్మపేట: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

### సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**దమ్మపేట:** పామాయిల్ ధర పెంపునకు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చిత్రపటాలకు మండలంలోని నాయుడుపేట పామాయిల్ రైతులు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పామాయిల్ రైతులు మాట్లాడుతూ.. పామాయిల్ దిగుమతి సుంకాన్ని పెంచిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాజాసింగ్ చౌహాన్, తెలంగాణ సీఎం, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోరంపూడి వెంకటేశ్వరరావు, దొడ్డ చినసత్యం, కర్లపూడి బాలు, బొంతు అప్పారావు, బాల రామారావు, దొడ్డ భాస్కరరావు, చంద్రరావు పాల్గొన్నారు.